ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో గందరగోళం

- ఆన్‌లైన్ జాబితాలో కానరాని పేర్లు
- ప్రజాపాలన దరఖాస్తుల్లో టిక్ పెట్టినా నమోదు కాలే..
- మున్సిపల్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న దరఖాస్తుదారులు


సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వే గందరగోళంగా మారింది. అర్హులైన వారి పేర్లు సర్వే జాబితాలో లేక పోవడంతో లబోదిబోమంటున్నారు. ప్రజాపాలన దరఖాస్తులో ఇందిరమ్మ ఇళ్లు కావాలని టిక్ పెట్టి నా.. ప్రస్తుత సర్వే యాప్‌లో ఆ పేర్లు కనిపిస్తలేవు. దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో ఆపరేటర్లు చేసిన తప్పు ఇప్పుడు ఆశావాహులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలనలో పట్టణంలోనిని 48 వార్డుల నుంచి 20 వేల 605 మంది దరఖాస్తులు చేసుకోగా డిసెంబరు 30వ తేది వరకు 15 వేల 792 మంది మాత్రమే లబ్ధిదారులను వార్డు ఆఫీసర్లు ఇంటింటి సర్వేను చేశారు.

ఆపరేట్ల తప్పిదమే కారణం

ప్రజాపాలన దరఖాస్తులు త్వరితిగతిన ఆన్‌లైన్ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ దరఖాస్తులను ప్రైవేటు ఆపరేట్లతో పాటు ఇతరుల నుంచి ఆన్‌లైన్ ప్రక్రియను చేపట్టడంతో వారు ఇష్టానుసారంగా ఆనేక తప్పిదాలు చేశారు. అయితే చాలా వరకు తెలిసి తెలియక ఆన్‌లైన్ చేపట్టడంతో మిర్యాలగూడ మున్సిపాలిటీలో దరఖాస్తులు చేసుకుంటే ఆ దర ఖాస్తులు సుమారు 250 నుంచి 500 దరఖాస్తుల వరకు నకిరేకల్ మున్సిపాలిటీలోకి వెళ్లాయి. దీంతో అర్హులైన లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం జరిగిం దని లబోదిబోమంటున్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఇం టింటి సర్వేలో భాగంగా మున్సిపాలిటీలోని 18వ వార్డు సుందర్‌నగర్‌లో ధనావత్ జానకి-హర్యా నాయక్ ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్నప్ప టికీ వారి దరఖాస్తు మాత్రం ఆన్‌లైన్‌లో లేదు. అదే విధంగా 10వ వార్డుకు చెందిన ఎస్. మాధవి దర ఖాస్తు కూడా ఆన్‌లైన్‌లోకి ఎంట్రీకాలేదు. ఇలా చాలా వరకు ఉన్నాయి. అర్హులైన వారు అందరు దరఖాస్తుల రశీదులు పట్టుకొని మున్సిపల్ కార్యా లయం చుట్టూ తిరుగుతున్నారు. అదే విధంగా మరి కొన్ని కొంత వరకు హైదరాబాద్, మాడుగుల పల్లి, మిర్యాలగూడ, వేములపల్లి, తిప్పర్తి మండ లాల్లో తమ దరఖాస్తులు చూయిస్తున్నాయని అబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆపరే టర్లు ఇష్టారాజ్యంగా నమోదు చేయడంతోతమ తీవ్ర అన్యాయం జరిగిందని, తిరిగి తమ దరఖాస్తు లు సరి చేయాలని కోరుతున్నారు.

ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రావాలి



మున్సిపాలిటీలో అనేక మంది ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు చేసుకు న్నారు. కాని యాప్‌లో దరఖాస్తులు చేసుకోలేద న్నట్లుగా ఫిర్యాదులు వస్తున్నాయి. ఆన్‌లైన్‌లో ఏమైనా తప్పిదం ఆపరేట్ల ద్వారా అయి ఉం డోచ్చు. ఇంకా కొందరి దరఖాస్తులు ఆన్‌లైన్‌చే యలేదు. ఎడిట్ ఆప్షన్ వస్తే తప్ప ప్రస్తుతానికి పరిష్కారం లేదు. ప్రభుత్వం నుంచి మార్గదర్శ కాలు రాగానే తిరిగి దరఖాస్తులు తీసుకొని పరిశీలిస్తాం.

– మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ

ప్రజల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం


దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

త్రిపురారం : గ్రామాల్లో ప్రజల ఆర్థిక అభివృద్ధే తమ ధ్యేయమని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయ వీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నిడమనూరు మండ లంలోని ఊట్కూరు, వెంకటాపురం గ్రామానికి చెం దిన దివ్యాంగులకు ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి సొంత నిధులతో బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వికలాంగులకు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సమాజంలో దివ్యాంగులను ప్రతి ఒక్కరూ గౌరవించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ సత్యం, ముంగి శివ మారయ్య, కొండ శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ కృష్ణయ్య, నర్సింగ్ విజయ్ రెడ్డి, వెంకట రమణ, నర్సింగ్ శ్రీను, నాగయ్య, రవి, సైదులు, సతీష్, రవి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలి


డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలిస్తున్న సీపీఎం నేతలు

మిర్యాలగూడ అర్బన్ : డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేసిన అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి అందించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యు లు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలంలోని ఆలగడప, కొత్తగూ డెం, లావూడితండాలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సీపీఎం బృందం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తామన్న హామీలో భాగంగా డబుల్ బెడ్ రూంలను పూర్తిస్థాయిలో కట్టించడంలో నేటి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిం చారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేసి 90శాతం పూర్తయిన ఇళ్లను అర్హులను గుర్తించి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ ఎం మండల పార్టీ కార్యదర్శి మూఢావత్ రవినాయక్, మండల నాయకులు గుడా నాగేంద్ర ప్రసాద్, గోవింద్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటయ్య, పాపయ్య, శ్రీను, నారాయణ, సైదులు, ఇమాం తదితరులున్నారు.

క్లుప్తంగా

హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలని వినతి


ఆర్.కృష్ణయ్యతో విజయ్‌కుమార్

నాగార్జునసాగర్ : బీసీ వసతిగృహాల్లో మౌలిక వసతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షుడు కొడ విజయ్ కుమార్ ఆదివారం రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సం దర్భంగా విజయ్ మాట్లాడుతూ గత కొంత కాలంగా బీసీ సంక్షేమ వసతిగృహాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న రమేష్‌నాయక్

కొండమల్లేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు రమా వత్ లక్ష్మణ్‌నాయక్ పేర్కొన్నారు. కస్తూ రిబాగాంధీ పాఠశాల ఎదుట నిర్వహించిన ధర్నా ఈ కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులతో చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, పూజ, మంజుల, ఆరాధ్య, మౌనిక, కల్పన, మల్లీశ్వరీ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక


కాంగ్రెస్‌లో చేరుతున్న రాజారావు

కొండమల్లేపల్లి : బీఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షుడు యేకుల రాజారావు ఆదివారం తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, దేవర కొండ ఎమ్మెల్యే బాలునాయక్ సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సంద ర్భంగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.

నూతన కమిటీ ఎన్నిక


నియామక పత్రం అందజేస్తున్న ఎలక్షన్ కమిటీ సభ్యులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని పద్మావతి కాలనీ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్య వర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడి గా నేతి రఘుపతి, సహాయ అధ్యక్షులుగా ఏడు దొడ్ల వెంకట్రామిరెడ్డి, కె.లక్ష్మీచారి, ప్రధాన కార్యదర్శిగా కొండూరు ఆంజనేయులు, సహాయ కార్యదర్శులుగా ఎమ్.ప్రభాకర్‌రావు, ఎస్. కరుణాకర్‌రెడ్డి, ఏ. పద్మావతి, కోశాధి కాగారి గుత్తా నర్సింహారెడ్డి, ఆర్గనైజర్‌గా మామిడాల రమేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నటువా రామ్మోహన్, కె.సులోచన, ఎన్.శ్రీధర్, బి.రత్నకుమారి, కె.జవహర్‌లాల్, అలుగుబెల్లి వరలక్ష్మి, కుంభం గెల్వాల్‌రెడ్డి, సీహెచ్.శో భారాణి, సింధు లవకుమార్, ఎక్స్ అఫీషియో మెంబర్‌గా వార్డు కౌన్సిలర్ కేసాని వేణుగోపా ల్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారు లుగా సూరి జానకిరామశర్మ వ్యవహరించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియా మక పత్రాలు అందజేశారు.

మహిళలు, చిన్నారుల భద్రత ప్రభుత్వాలదే


మాట్లాడుతున్న ప్రభావతి

నల్లగొండ టౌన్: మహిళలు, చిన్నారుల భద్రత ప్రభుత్వాలదే అని ఐద్వా జిల్లా కార్యదర్శి పాల డుగు ప్రభావతి అన్నారు. ఆదివారం నల్లగొం డలోని బాల భవనంలో ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో జరిగిన సెమినార్‌లో ఆమె మాట్లా డారు. మహిళలకు, బాలలకు పౌష్టికాహారం అందకపోవడంతో రక్తహీనతకు గురవుతున్నా రని అన్నారు. పౌష్టికాహారం అందించే బా ధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలన్నారు. చిన్నా రులు, మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఆడపిల్లల నిష్పత్తి రోజురోజుకూ తగ్గిపోతోందన్నారు. ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశం లో ట్రస్ట్ సభ్యురాలు మంజుల పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే రాజ్యాంగ పరిరక్షణ


చర్చా వేదికలో మాట్లాడుతున్న భూరం అభినవ్

మిర్యాలగూడ టౌన్ : ప్రజల భాగస్వామ్యంతోనే భారత రాజ్యాంగం పరిరక్షణ అని కుల నిర్మూలన పోరాట సమితి భూరం అభినవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపులో మహాత్మా జ్యోతిరావ్‌పూలే బీసీ భవనంలో జన విజ్ఞాన వేదిక, ప్రొగ్రెసివ్, సమూహా రైటర్స్ ఫోరం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 75ఏళ్ల భారత రాజ్యాంగం-సవాళ్లు‘ అనే అంశంపై నిర్వహించిన చర్చా వేదికలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగాన్ని అర్థం చేసుకునే విధా నంలో మనిషి మనిషికి తేడాలు ఉన్నాయని, సరైన విధానంలో ఆలోచించినట్లు అయితే రాజ్యాంగం అందరికీ సమన్యాయాన్ని కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో జేవీవీ నేత డాక్టర్ ముప్ప రామా రావు, విద్యావంతుల వేదిక రాష్ట్ర నేత అంబటి నాగయ్య, సామాజికవేత్త డాక్టర్ జాడీ రాజు, సమూహా రైటర్స్ ఫోరం ఉమ్మడి జిల్లా కన్వీనర్ కస్తూరి ప్రభాకర్, మాలమహానాడు జాతీయ అధ్య క్షులు తాళ్లపల్లి రవి, భారత్ బచావో జిల్లా అధ్యక్షు రాలు ఉదయ, కేవీపీఎస్ రాష్ట్ర నేత రెమడాల పరశు రాములు, జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందు కూరి సుదర్శన్, కొండల్‌రెడ్డి, కోల శ్రీనివాస్, డిటీ ఎఫ్ నేత గణేష్, మైనార్టీ నాయకులు మౌజంహు స్సెన్, డాక్టర్ సాహితి, అరుణ, సుజాత, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : పట్టణంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏడీఈ వేణుగోపాలచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ లైన్ పనులు జరుగుతున్న మిర్యా లగూడ రోడ్డు, ప్రకాశం బజార్, మాన్యం చెల్క ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

పీసీసీ అధ్యక్షుడికి ఘన స్వాగతం


దీపాదాస్ మున్షీ, మహేశ్‌కుమార్‌గౌడ్‌లకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే, నాయకులు

కొండమల్లేపల్లి : సాగర్‌లో జరుగుతున్న బంజారా ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనేందుకు వెళ్తున్న కాం గ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌లకు ఆదివారం మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. స్థానిక పాల శితలీకరణ కేంద్రంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేమన్‌రెడ్డి, ఎంపీ.సి రాజ్‌ఖాన్, నాయకులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి


మాట్లాడుతున్న రాపోలు వీరమోహన్

మిర్యాలగూడ టౌన్ : పద్మశాలీలు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమో హన్, నేరేడుచర్ల గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మార్కండేయ అన్నారు. ఆదివారం పట్టణంలోని అద్దంకి-నార్కట్‌పల్లి బైపాస్‌లోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పద్మశాలి సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం సమావేశంలో మాట్లాడారు. పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికం గా, సామాజికంగా వెనుకబడిపోయారన్నారు. అర్హులైన పద్మశాలీలందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వా లన్నారు. పద్మశాలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సాయం అందించాలన్నారు. పద్మశాలీ సం ఘం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు పున్నా రాములు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమం లో బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సం యుక్త కార్యదర్శి మారం శ్రీనివాస్, డాక్టర్లు ఆశోక్‌కు మార్, మణిరత్నం, నియోజకవర్గ నాయకులు ఎం. ప్రసాద్, కొంగరి నారాయణ, లక్ష్మినారా యణ, రావిరాల శ్రీనివాస్, బ్రహ్మం, ప్రవీణ్, చిలుకూరి శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి మాజీ ఎమ్మెల్యేల పరామర్శ


భాగ్యమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు


భాగ్యమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

వేములపల్లి(మాడుగులపల్లి) : ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తల్లి భాగ్యమ్మ అనారోగ్యం తో ఇటీవల మృతిచెందారు. ఈ విషయం తెలుసు కున్న మాజీ ఎమ్మెల్యేలు నల్ల మోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డిలు మాడుగులపల్లి మండ లంలోని చర్లగూడెం గ్రామానికి చేరుకోని భాగ్యమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని, కుటుంబసభ్యు లను పరామర్శించారు. వారి వెంట మాజీ పీఏసీఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, పాలుట్ల బాబయ్య, మాజీ సర్పంచ్‌ల ఫోరం మం డల అధ్యక్షుడు మారుతి వెంకట్‌రెడ్డి, అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి, సాలయ్య, సైదులు, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి భాగ్యమ్మ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించి ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని పరామర్శించారు. ఆయన వెంట సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయులు పాదూరి శశిధర్‌రెడ్డి, రొం డి శ్రీనివాస్, మంగారెడ్డి, వినోద్‌నాయక్ ఉన్నారు.

'రాష్ట్రంలో దగా పాలన నడుస్తోంది'


మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వేములపల్లి : రాష్ట్రంలో దగా పాలన నడుస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, జిల్లా నాయకుడు కట్టా మల్లేశ్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం చేసిన రుణమాఫీ కొం దరికే వర్తించడంతో అనేక మంది రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల సమ యంలో రైతులకు రైతు భరోసా కింద రూ.15వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు రూ.12వేలు ఇస్తామనడ మేంటని ప్రశ్నించారు. అదేవిధంగా అంగన్‌వాడీ లకు, ఏఎన్ఎం, ఆశాలకు ఇచ్చిన హామీలను నెరవే ర్చాలన్నారు. జనవరి 26కైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో చిర్ర మల్లయ్యయాదవ్, మజ్జిగపు సుధాక ర్‌రెడ్డి, కాంట్రగడ్డ గోపాల్‌రావు, గౌరు శ్రీనివాస్, సైదిరెడ్డి, వెంకట్‌రెడ్డి, సందీప్, నాగరాజు, శంకర్, నగేష్, నాగయ్య, లింగారెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపూజ, అన్నదానం


ఆశ్రమంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని 20వ వార్డు రెడ్డి కాలనీలో గల పులిమేడు ఆశ్రమంలో ఆదివారం అయ్యప్ప మహా పూజలను గోళ్ల వెంకటాచలం-శి వమ్మ దంపతులు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాలధారులకు మహా అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. అదే విధంగా యర్నేని రామారావు-నీరజ దంపతులు కూడా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేణు గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు నర్సిరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి బాలు, బలరాం , గురుస్వాములు గోదాల జానకిరాంరెడ్డి, యాదిరెడ్డి, కిశోర్‌రెడ్డి, డప్పు శ్రీనివాస్, శ్రీనివాస్‌రావు, శ్రీనువాస్, రామారావు, లక్ష్మణ్, తాళ్ల వెంకట్‌రెడ్డి, పాలడుగు రంగారావు, రాజా, రమేష్ గౌడ్, కొండల్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

యాదవులు ఐక్యతతో అభివృద్ధి సాధించాలి


వేములపల్లి : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న యాదవ సంఘం నాయకులు


దేవరకొండ : మల్లీశ్వరిని సన్మానిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : యాదవులు ఐక్యతతోనే అభి వృద్ధి సాధించాలని షీప్ అండ్ గోట్స్ డెవలప్‌మెంట్ తెలంగాణ స్టేట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమె ట్ల బాలరాజు యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని నాగార్జుననగర్‌లో యాద వ భవనం లో అఖిల భారత యాదవ సంఘం మిర్యాలగూడ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన క్యాలెండర్‌ను యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ రమాదేవి వెంకట్ యాదవ్‌తో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. యాదవులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా పూర్తిగా వెనుకబడి పాయారన్నారు. యాదవులందరూ రాజకీయాలకు అతీతతంగా ఒకే వేదికగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత పగిడి రామలింగయ్య మాట్లాడుతూ యాదవ భవనం పూర్తిస్థాయిలో నిర్మించేందుకు నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డిని రూ.10లక్షల మంజూరు చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. వివిధ రంగాల్లో ప్రాముఖ్యతను చాటుతున్న యాదవుల వివరాలను సేకరించి 20 ఏళ్లుగా యాదవ సంఘం క్యాలెండర్‌ను విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్యాలెండర్ రూపకర్త జంగా లక్ష్మణ్ యాదవ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, దారం మల్లేష్ యాదవ్, చిమట మధార్, మట్టపల్లి సైదులు యాదవ్, మల్గం రమేష్, చల్లా నాగమ్మ, వెంకన్న యాదవ్, కృష్ణ, బిక్షం, వెంకటర మణ, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

దేవరకొండ : యాదవులు అన్ని రంగాల్లో రాణిం చాలని అఖిల భారత యాదవ మహాసభ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కొండ్ర మల్లీశ్వరీ శ్రీశైలం యాదవ్ అన్నారు. ఆదివారం దేవరకొండలో ఏర్పాటు సమావేశంలో ఆమె మాట్లాడారు. యాద వులు రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం కావాలని ఆమె కోరారు. యాదవుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొ న్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన యాద వులు సద్వినియోగం చేసుకొని ఆర్థిక పురోగతి సాధించాలని ఆమె ఆకాంక్షించారు. అఖిల భారత యాదవ మహాసభ మహిళా విభాగం రాష్ట్ర కార్యద ర్శిగా ఎన్నికైన ఆమెను యాదవ సంఘం నాయకు లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నక్క వెంకటేష్‌యాదవ్, ముత్యాల సర్వయ్య, శవ్వ నారాయణ, గడ్డం వెంకటయ్య, బచ్చనమోని వెంకటయ్య, నేతాళ్ల వెంకటేష్, మాడెం రాములు, ముత్యాల శేఖర్, నల్లగాసు విజయ్, శ్రీను, సలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

వేములపల్లి : డివిజన్ యాదవ సంఘం నూతన సం వత్సర క్యాలెండర్‌ను మండల కేంద్రంలో ఆదివారం యాదవ సంఘం నాయకులు ఆవిష్క రించి మాట్లాడారు. యాదవుల రాజకీయ, ఆర్థికాభి వృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్‌లు చిర్ర మల్లయ్యయాదవ్, జడ రాములుయాదవ్, చిర్ర సాంబమూర్తి, చిర్ర వీరస్వామి, నాయకులు గుండెబోయిన నాగేశ్వర్ రావు, లింగయ్య, చేగొండి మురళీయాదవ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు సముచిత స్థానం కల్పించాలి

హుజూర్‌నగర్ : సమాజంలో దివ్యాంగులకు సము చిత స్థానం కల్పించాలని రైస్ మిల్లర్స్ అసోసియే షన్ మాజీ అధ్యక్షుడు కుక్కడపు రామ్మోహన్ రావు అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో నిర్వహిం చిన పట్టణ దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగులకు అవకాశం కల్పిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. అనంతరం ఆ సంఘం నూతన సంవత్సర క్యాలెండ ర్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గౌరవ సల హాదారులు ఆకుల రాము, దామెర అనంతలక్ష్మి, పట్టణ అధ్యక్షుడు వీరాంజనేయులు, కార్యదర్శి ఖాదర్ మండల కన్వీనర్ పిచ్చయ్య, లక్ష్మణరావు, శ్రీనివాస్, అసోదు, శ్రీను, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, రూపారాణి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

అధ్వానంగా డ్రెయినేజీలు


కాల్వల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం

మిర్యాలగూడ : మిర్యాలగూడ సబ్ కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న భారీ డ్రెయినేజీల్లో చెత్తాచె దారం పేరుకుపోయి దుర్వాసన వెద జల్లుతుంది. మిర్యాలగూడలో ప్రధాన మురుగు కాల్వలు రెండు ఉన్నాయి. ఒక కాల్వ నందిపాడు శివారు నుంచి రాజారైస్ మిల్లు, ఉస్మాన్‌పుర, సీతారాంపురం, బంగారుగడ్డ, చాకలిబ జార్, రాంనగర్, షాబునగర్, తాళ్లగడ్డ గుండా అప్పలమ్మ చెరువులో మురుగు కలుస్తాయి. అదేవిధంగా రవీంద్రనగర్ నుంచి హనుమాన్‌పేట, అశోక్‌నగర్, వాసవికాలనీ, రెడ్డి కాలనీ, ముత్తిరెడ్డికుంట, వినోభానగర్, సుందర్‌నగ ర్, సబ్ కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయం, విద్యాన గర్, గాంధీనగర్ గుండా మరో కాల్వ అప్పలమ్మ చెరువులో మురుగు నీరు కలుస్తాయి. మురుగు కాల ్వలో పేరుకపోయిన పూడిక తీయకుంటే కాల్వ వెం ట ఉన్న పల్లపు ప్రాంతాల ఇళ్లు ముంపుకు గుర య్యేవి. అయితే ప్రతి ఏటా రూ.30లక్షలు ఖర్చుతో పూడిక తీసే పనులు మున్సిపల్ ఆధ్వర్యంలో చేసేవారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు పనులు చేపట్టేందుకు ప్రతిపాదించిన పూడిక తీత పనులు చేపట్టలేదు. ఈ మురుగు కాల్వ డివిజన్ ప్రధాన కార్యాలయం సబ్ కలెక్టరేట్ గుండా పోతున్నా పేరుకపోయిన మురుగు పూడిక తీయక పోవడంతో దుర్వాసన, చెడుగు గాలులు వీయడం తో కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, వచ్చే ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని ఇప్పటికైనా అధికారులు స్పందించి కాల్వల్లో పూడిక తీత పనులు చేపట్టాలని కోరుతున్నారు.

భట్రాజులకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించాలి

హుజూర్‌నగర్: ప్రభుత్వం భట్రాజులకు రాజకీయా ల్లో ప్రాధాన్యత కల్పించాలని బట్రాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్ రాజు కోరారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్‌హాల్‌లో సంఘం జిల్లా మొదటి వార్షికోత్సవ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బట్రాజ్ కులస్తులకు సంక్షేమ పథకాలు అందించాలన్నారు. సంఘం కోసం పనిచేసిన రాష్ట్ర, జిల్లా నాయకులను సన్మానించారు. అదేవిధంగా పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.4వేల చొప్పున 15 మందికి గోల్డ్ మెడల్, డిక్షనరీలు అం దజేశారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు బొల్లెపల్లి రఘురామరాజు ప్రధాన కార్యదర్శి దేను మకొండ శేషం రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, రాష్ట్ర యువజన సం ఘం అధ్యక్షులు కూరపాటి నరసింహారాజు, నరస రాజు, శంకరరాజు, బహటం శ్రీనివాసరాజు, తం గెళ్ల వెంకట చంద్ర, నక్క రమాదేవి, జయప్రద, తం గెళ్ల శైలజ, కూరపాటి కృష్ణంరాజు పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారి


కొప్పోలు- నడికూడల మధ్య కంపచెట్లతో మూసుకుపోయిన రోడ్డు

గుర్రంపోడు : మండలంలోని కొప్పోలు నడి కూడ గ్రామాల మధ్య కంపచెట్లతో మూసుకు పోయి రహదారి అధ్వాన్నంగా మారింది. ఎనిమిది కిలోమీటర్ల ఈ రోడ్డు పూర్తిగా కంకర తేలి పాదచారులు కూడ నడవలేనంతగా మారింది. 15 ఏళ్ల క్రితం తారు రోడ్డు వేసినా ఇం తవరకు మరమ్మత్తులకు నోచుకోలేదు. హాలియాకు ఈ రోడ్డు ద్వారా నిత్యం ప్రయా ణాలు సాగుతున్నా కనీస మరమ్మత్తులు కూడ పట్టించుకోవడం లేదు. ఇటీవల ఈ మార్గంలోని గ్రామాల పాఠశాలలకు వెళ్లే టీచర్లు తమ కార్లు వెళ్లేలా క్రింది భాగం తగలకుండా గుంతల్లో స్వయంగా మట్టి పూడ్చుకున్నారు. తరుచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులకు చలనం లేదని గ్రామ కాంగ్రెస్ నాయకులు వడ్డ గోని గంగాధర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. కం పచెట్లను ఆర్‌అండ్‌బీ సిబ్బందితో తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.